క్లుప్తంగా

బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక



కురవి: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలకు సీరోలు మండలం చింతపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం బానోత్ శంకర్ నాయక్ బుధవారం తెలిపాడు. గత నెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో అండర్–13 విభాగంలో జరిగిన పోటీలో 8 మంది విద్యార్థులు అజయ్, విక్రమ్, మమత, దీపిక, మమత, డి.అక్షయ, బి.నిత్య, ఎం.నవ్య అత్యంత ప్రతిభ కనబర్చినట్లు ఆయన వివరించారు. ఈనెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు హైదరాబాద్‌లో పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

అండర్–14 విభాగంలో..

రాష్ట్రస్థాయి అండర్–14 విభాగం బాస్కెట్ బాల్ పోటీలో కురవి మండలంలోని మోద్గుల గూడెం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థినులు రాసాల పల్లవి, వెంపటి పూజలు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎం.సత్యనారాయణ చారి, పీఈటీ పిల్లి కాశీనాథ్ బుధవారం తెలిపారు.

బయ్యారం వాసికి డాక్టరేట్



బయ్యారం: బయ్యారం మండల కేంద్రానికి చెందిన మబ్బు వెంకటేశ్వర్లు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందాడు.

వేంకటేశ్వరస్వామికి శావలు

గార్ల: వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం భక్తులు స్వామిని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ప్రతిష్ఠించి దేవాలయం చుట్టూర ఘనంగా శావలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు రాముస్వామి, వెంకన్నచార్యులు, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ దంపతులు బూడిద రాణి అరుణ్‌గౌడ్, ఎస్‌బీఐ మేనేజర్ దిలీప్ పాల్గొన్నారు.

కాడెద్దుల పంపిణీ

కేసముద్రం: మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన జక్కుల సోమయ్య అనే రైతుకు, ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీరం గోపాల్‌రెడ్డి మంగళవారం రెండు ఎద్దులను ఉచితంగా ఇచ్చాడు. గోపాల్‌రెడ్డి తన కుమారుడైన భీరం వెంకట్‌రెడ్డికి చెందిన గోశాల నుంచి ఆ రెండు ఎద్దులను వ్యవసాయ పనుల నిమిత్తం ఇచ్చినట్లు తెలిపారు.

కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడించాలి

నెహ్రూసెంటర్: కార్మిక వ్యతిరేక పార్టీలను ఎన్నికల్లో ఓడించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వీరభవన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను విస్మరించిందన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్, శ్రీనివాస్, రవి, మున్నా, రమేష్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన ఉండాలి

చిన్నగూడూరు: బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ షేర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. కార్యక్రమంలో సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వసుంధర, కౌన్సిలర్ సుమలత, మండల కమ్యూనిటీ మొబిలైజర్స్ సోమన్న పాల్గొన్నారు.

పోరాటానికి సిద్ధం కావాలి

మరిపెడ రూరల్: తెలంగాణ ఉద్యమకారులు మరో పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ ఉద్యమకారుడు కోట రత్నాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని బుర్హాన్‌పురంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం విస్మరిస్తే మరో ఉద్యమం చేపట్టక తప్పదని హెచ్చరించాడు. ఉద్యమకారులు మౌలాన, రవి, సోమన్న పర్ష నాయక్, వెంకన్న పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

చిన్నగూడూరు: మండల కేంద్రంలో ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

బీఆర్ఎస్‌లో చేరిక

కొత్తగూడ: వైఎస్సార్ టీపీ మండల అధ్యక్షుడు ముడికె సంతోష్, గుండంపల్లి ఉప సర్పంచ్ కొట్టె నాగేష్‌లు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు.

బీజేపీని ప్రజలు ఆదరించాలి

● పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్‌నాయక్

మహబూబాబాద్ రూరల్: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న బీజేపీని ప్రజలు ఆదరించాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి, రెడ్యాల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం పలు పార్టీల నుంచి యువకులు బీజేపీలో చేరారు. మండల అధ్యక్షుడు పసుపులేటి నవీన్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

నర్సింహులపేట: డోర్నకల్‌లో బీజేపీ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య సంగీత అన్నారు. మండల కేంద్రంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో నేడు(గురువారం) మధ్యాహ్నం బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బహిరంగ సభ ఉందని, సభ విజయవంతం కోసం సన్నాహాలు జరుగుతున్నా



మహబూబాబాద్ రూరల్: రెడ్యాలలో ప్రచారం చేస్తున్న హుస్సేన్‌నాయక్

యని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహేష్, పూర్ణచందర్, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, సురేష్, యాకసాయిలు, బిచ్చానాయక్, రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: రాష్ట్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం అని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్య సంగీత అన్నారు. మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రారావుతో కలిసి ప్రచార వాహనాలు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, తాడపూర్ణచందర్, మండల మహిళ



నర్సింహులపేట: ప్రచారం చేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంగీత

మోర్చా అధ్యక్షురాలు సారరెడ్డి రాణిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక..

గూడూరు: మాయమాటలతో ప్రజలను నమ్మించి మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించాలని మాజీ జెడ్పీటీసీ నాయిని ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని దామరవంచలో బుధవారం పలు పార్టీలకు చెందిన 120 కుటుంబాలు ఆయన ఆధ్వర్యంలో బీజేపీలో చేరగా, పార్టీ కండువా కప్పి ఆహ్వానించాడు. నాయకులు మోదీన్‌నాయక్, సర్పంచ్ కొమ్మాలునాయక్ పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు ఉద్యమిద్దాం

నెహ్రూసెంటర్/బయ్యారం: భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధన కోసం ఉద్యమిద్దామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. అమరవీరుల సంస్మరణ సభల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని శ్రీరంగదాసు, మాధవన్న స్మారక స్థూపాల వద్ద న్యూడెమోక్రసీ జెండాలను బుధవారం ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న, ఎస్కె బాబన్న, గుజ్జు దేవేందర్, సామ పాపయ్య పాల్గొన్నారు. దేశంలో ప్రజలపై సాగుతున్న దోపిడీ వ్యవస్థలను కూల్చినప్పుడే అమరులకు నిజమైన నివాళి అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. కార్యక్రమంలో పూనెం ప్రభాకర్, జగ్గన్న, వీరన్న, సూర్యం పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను సాదిద్దాం

గార్ల: అమరవీరుల ఆశయ సాధన కోసం యువత ముందుండి సమరశీల పోరాటాలు నిర్వహించాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పాల పోచారం గ్రామంలో అమరవీరుల వారోత్సవాల



నెహ్రూసెంటర్: మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

సందర్భంగా ఎస్కె బాబు సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సభలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సక్రు, వీరభద్రం, మనోహర్, మంగీలాల్, మాన్యా, సక్రు, సర్వయ్య, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: దోపిడీని కూల్చివేయడమే అమరులకు నిజమైన నివాళి అని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, చంద్రన్న అన్నారు. బుధవారం మండలంలోని కల్వల గ్రామంలో జంపాల మల్లేషం, ఎదునూరి వెంకన్న స్థూపాల వద్ద జెండా ఆవిష్కరించి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, రంగయ్య, వెంకన్న, మల్లన్న, రాము పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

కురవి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు తోట రమేష్ అన్నారు. బుధవారం సీరోలు మండలం కాంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ విజయం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకన్న, బుచ్చిరెడ్డి, చంద్రయ్య, శ్రీను, నరేష్, శ్రీపాల్ పాల్గొన్నారు.

డోర్నకల్: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. బంకట్‌సింగ్‌తండాలో రెడ్యానాయక్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాంకుడోత్ సుజాత, నాయకులు బోడ హరిలాల్, దారావత్ కృష్ణ పాల్గొన్నారు.

పెద్దవంగర: కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందలేదని బీఆర్ఎస్ మండల



కురవి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సీనియర్ నాయకుడు, ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్ రెడ్డి అన్నారు. మండలంలోని గంట్లకుంట గ్రామంలో బుధవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి రావు, సోమారెడ్డి, వెంకన్న, సంజయ్, సుధీర్, రాజు యాదవ్, జ్ఞానేశ్వరచారి, సర్పంచ్ భాస్కర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోసం చేసిన బీఆర్ఎస్

కురవి: విద్యార్థులను, యువతీ, యువకులను మోసం చేసిన బీఆర్ఎస్‌ను ఓడించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను ఎమ్మెల్యే రెడ్యానాయక్ నిర్వీర్యం చేశాడని విమర్శించాడు. కార్యక్రమంలో నాయకులు జ్యోతిబసు, వీరేందర్, ప్రవీణ్, గణేష్, మానస పాల్గొన్నారు.

క్రషర్ పేలుళ్లపై ఫిర్యాదు

గూడూరు: మండలంలోని పొనుగోడు శివారు నెక్కొండ రహదారి పక్కన బోడ గుట్టపై క్రషర్ పేలుళ్లపై సమీప రైతు కామగోని అబ్బయ్యగౌడ్, కౌలు రైతు భూక్య బాలు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ.. క్రషర్ పేలుళ్లతో ఎగిరి వచ్చిన రాళ్లు చేతికి వచ్చిన పంట పొలాల్లో పడి పంటలు ధ్వంసం అవుతున్నాయన్నారు.

రథయాత్రను విజయవంతం చేయాలి



కేసముద్రం: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కేసముద్రం: జిల్లా కేంద్రంలో ఈనెల 4న చేపట్టే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రథయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపుడి అరుణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ రథయాత్ర కరపత్రాలను సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బిర్రు యుగేందర్, కొమురన్న, కరుణాకర్, ప్రేమ్, చంటి, శివ పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: ఈనెల 18న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శాగంటి రమేష్ అన్నారు. మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో ఇరుగు రవి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా ఈనెల 4వ తేదీన జిల్లా కేంద్రంలోని హన్మంతుని గడ్డ అంబేడ్కర్ భవన్‌లో విశ్వరూప మహాజభ సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు తప్పెట్ల ఉపేందర్, సీమ సురేష్, మట్టే ఉపేందర్, పుల్లూరి వీరబాబు, వెంకన్న, బాబు, యాసిన్, శివ రామకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మహబూబాబాద్ రూరల్: పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్



గంగారం: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్ సమక్షంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

గంగారం: మండలంలోని కోమట్లాగెం గ్రామానికి చెందిన మేడ లక్ష్మణ్‌రావు, పిడబోయిన హరికృష్ణ, పూనెం శ్రీకాంత్, సిద్దబోయిన విష్ణు, జోగ రాజు, ముడిగ సందీప్, మేడ పాపారావు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి దనసరి సీతక్క కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గంగారం, కొత్తగూడ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిళి, మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు ముడిగ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళీనాయక్‌ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కమ్మ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ శాంతికపోతాలను (పావురాలను) బుధవారం ఎగురవేశారు.

నాయకులకు బుద్ధి చెప్పడానికే బరిలో..



మాట్లాడుతున్న శేఖర్‌నాయక్

మహబూబాబాద్ అర్బన్: ఎన్నికల హామీలు నెరవేర్చని నాయకులకు బుద్ధి చెప్పేందుకే మానుకోట ఎమ్మెల్యే ఎన్నికల పోటీల్లో ఉన్నానని బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుగులోతు శేఖర్ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఎస్పీకి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్, జిల్లా ఇన్‌చార్జ్ దార ప్రసాద్‌రావు, జిల్లా అధ్యక్షులు ఇసంపెల్లి ఉపేందర్, జిల్లా కోశాధికారి జింక లక్ష్మణ్, ఈసీ సభ్యులు తొప్పెట్ల చాణక్య, అసెంబ్లీ అధ్యక్షులు తోకల నాగరాజు పాల్గొన్నారు.

‘12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ’

నెహ్రూసెంటర్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎస్టీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రంలో 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నామని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ (నంగారబేరి) రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్టీ సంఘాల ఐక్య వేదిక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహబూబాబాద్ అసెంబ్లీ అభ్యర్థిగా వట్టం ఉపేందర్‌ను ప్రకటించారు. సమావేశంలో



మాట్లాడుతున్న నాయకులు

బుచ్చయ్య, భూక్య బాలాజీ, వెంకన్ననాయక్, సంతోష్‌నాయక్, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పలువురి రాజీనామా

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు కౌన్సిలర్ అరెంపుల విజయ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తీరు నచ్చకనే పార్టీకి రాజీనామా చేశానన్నారు.

బయ్యారం: బీఆర్ఎస్‌కు మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రేఖ ఉప్పలయ్యయాదవ్ బుధవారం రాజీనామా చేశాడు. పార్టీ మండల అధ్యక్షుడు అవలంబిస్తున్న వైఖరి నచ్చక పార్టీ నుంచి వెళ్లిపోతున్నట్లు ఆయన ప్రకటించాడు. ఉప్పలయ్య యాదవ్‌తోపాటు ఇర్సులాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు యాకూబ్‌రెడ్డి, నాయకులు వీరయ్య, మహేష్, సతీష్ పార్టీకి రాజీనామా చేశారు.

నెల్లికుదురు: మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్ నాయక్ విధానాలు నచ్చకనే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ గోగుల మల్లయ్య, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు పట్నం శెట్టి నాగరాజు బుధవారం తెలిపారు.

పార్టీని వీడినంత మాత్రాన నష్టం లేదు

బీఆర్ఎస్ పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి వచ్చిన నష్టం ఏమిలేదని, రాజీనామా చేసిన వారు వెన్నుపోటు పొడిచే రాజకీయాలు మానుకుని సక్రమంగా ఉండాలని జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎస్సారెస్పీ కాల్వకు గండి



నెల్లికుదురు: మండలంలోని మీట్యాతండాజీపీ శివారు మర్రికుంట తండా పరిధిలోని ఎస్సారెస్పీ కాల్వకు మంగళవారం రాత్రి గండిపడింది. దీంతో నీరు వృథాగా పోవడంతోపాటు, కోతకు వచ్చిన వరిపంట పొలాలు నీటమునుగుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

సీఎం సభకు తరలిన పార్టీ శ్రేణులు

బయ్యారం/గార్ల: ఇల్లందులో బుధవారం సీఎం కేసీఆర్ నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభకు పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షులు గణేష్, సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ఆర్ఎస్ఎస్ జిల్లా కమిటీ సభ్యులు సోమిరెడ్డి, ఆత్మ కమిటీ సభ్యులు ఐలయ్య, శ్రీను, మండల అధికారప్రతినిధి సత్తిరెడ్డి, గార్ల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్, ఎంపీపీ శివాజీచౌహాన్, ఎంపీటీసీ రమేష్, రాధాకృష్ణ ఉన్నారు.

పోలీసుల కవాతు

కురవి: మండలంలోని మోద్దులగూడెం, జుజ్జూర్ తండా గ్రామాల్లో బుధవారం సీరోలు పోలీసులతోపాటు కేంద్ర పోలీస్ బలగాలు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ ఎల్.రాజు, సీరోలు ఎస్సై ఎం.రామదేవి పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహించాలి

కేసముద్రం: లేబర్‌కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికుడితోపాటు, ఆతడి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం అన్నారు. బుధవారం మండలంలోని కల్వల గ్రామానికి వచ్చిన సీఎస్సీ జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్‌కు ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్షుడు గట్టయ్య, శ్రీనివాస్, ముప్పరవి, స్వామి, భాషా, పెద్దరవి, నర్సయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

యూత్ కమిటీ ఎన్నిక

గూడూరు: బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెసరి శివ, పట్టణ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చీదురు హరీశ్‌ను నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రచార కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్

గూడూరు: మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడిగా ఎలమంచ శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు మండల అధ్యక్షుడు నునావత్ రమేష్‌నాయక్ తెలిపారు. అదే విధంగా జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎండి. రసూల్ నియామకాన్ని ప్రకటించాడు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడి మృతి

దంతాలపల్లి: మండల కేంద్రంలో ఎంపీపీఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు అక్కిరెడ్డి వెంకటరెడ్డి(50) బుధవారం అనారోగ్యంతో సొంత గ్రామమైన రామానుజపురంలో మృతి చెందాడు. ఆయన మృతికి పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, తదితరులు నివాళులర్పించారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నెల్లికుదురు: మండలంలోని మదనతుర్తి గ్రామంలో ఏర్పుల వెంకన్న అనే రైతుకు చెందిన గేదె మంగళవారం మేతకోసం ఊరి చివరకు వెళ్లి తిరిగి రాకపోవడంతో బుధవారం రైతు మొండివాగు వద్దకు వెళ్లి చూడగా విద్యుత్ మోటారును లాగి ఉన్న తీగకు గేదె తాకడంతో, విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించాడు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ రైల్వేస్టేషన్ ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తి ఒకరు మంగళవారం అర్ధరాత్రి గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుని మృతిచెందాడని డోర్నకల్ జీఆర్పీ ఎస్సై శ్రీకాంత్ బుధవారం తెలిపాడు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మార్చురీ గదిలో భద్రపరిచామన్నారు. సుమారు 40నుంచి 45 వయసు ఉండవచ్చని తెలిపారు. సమాచారం తెలిస్తే 87126 58600 తెలపాలని కోరారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

నెల్లికుదురు: ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన చెడుపాక యాకమ్మ(40) కూలి పనిచేసుకుంటూ జీవనాన్ని సాగిస్తుంది. కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతుంది. ఈక్రమంలో ఆదివారం కడుపునొప్పి భరించలేక ఆదివారం రాత్రి గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం మృతిచెందింది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపాడు.